క్లుప్తంగా

పంచాయతీరాజ్‌లో డివిజన్లు ఏర్పాటు చేయాలి

నున్న(విజయవాడరూరల్): రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మాదిరిగా పంచాయతీరాజ్ డివిజన్లను ఏర్పాటు చేయాలని ఏపీ కలెక్టర్ (పంచాయతీవింగ్) మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నున్న గ్రామంలో రాష్ట్ర పీఆర్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ సమావేశం శనివారం జరిగింది. ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగిన నేపథ్యంలో రెవెన్యూకు సంబంధించి 76 డివిజన్లు ఉండగా, పీఆర్‌కు కేవలం 42 డివిజనల్ పంచాయతీ కార్యాలయాలు మాత్రమే ఉన్నాయన్నారు. డివిజన్లు పెంచాలని అసోసియేట్ ప్రెసిడెంట్ సీతారామయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. రాష్ట్ర గ్రామ సచివాలయాల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీటీవీ రమణ, స్టేట్ ట్రెజరర్ ప్రభురెడ్డి, పలు జిల్లాలకు చెందిన అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ మహిళా కార్మికులకు భద్రత కల్పించాలి

కృష్ణలంక(విజయవాడతూర్పు): మున్సిపల్ రంగంలో పని చేస్తున్న శ్రామిక మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు నిరోధించి భద్రత కల్పించాలని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ రంగంలోని శ్రామిక మహిళల రాష్ట్ర సదస్సు జరిగింది. ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాలనలో మహిళలపై లైంగిక వేధింపులు నిత్యకృత్యంగా మారాయన్నారు. మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. ఇందిర, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. సదస్సులో మహిళా నాయకులు తిరుపతమ్మ, సుజాత, మరియమ్మ, శ్రీవల్లి పాల్గొన్నారు.

గాయకుడు బాలుకు స్వరాంజలి

విజయవాడకల్చరల్: స్వరాలయ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంగీత దర్శకుడు, నిర్మాత ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం 77 జయంతి సందర్భంగా గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించే సెమీ క్లాసికల్ గీతాల కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమాలను సంస్థ అధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రభాకర్ స్వరాలయ లక్ష్యాలను వివరించారు. కార్యక్రమాన్ని సీనియర్ న్యాయవాది పి.మోహన్‌కుమార్ నిర్వహించారు. శాంతిశ్రీ, భారతి, శివనాగలక్ష్మి, గాయత్రి, కల్యాణి శిరీష, వైఎస్ రామకృష్ణ బాలు ఆలపించిన పలు గీతాలను ఆలపించారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేసేంత వరకు ఉద్యమం ఆగదని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏపీసీపీఎస్ఈఏ) స్పష్టం చేసింది. అలంకార్ సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో ఏపీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో శనివారం జీపీఎస్, సీపీఎస్‌కు వ్యతిరేకంగా ప్రతిఘటన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీపీఎస్‌ను అంగీకరించబోమన్నారు. ధర్నాలో అసోసియేట్ అధ్యక్షుడు సీఎం దాసు, వైస్ ప్రెసిడెంట్ నాసా ప్రసాద్, కోట్లా రాజేష్, ఏపీజేఏసీ సెక్రటరీ హృదయరాజు, ఎన్జీవో నాయకులు విద్యాసాగర్, సాయి శ్రీనివాస్, మహమ్మద్ హుస్సేన్, ఫ్యాప్టో, పీఆర్టీయూ, ఏపీటీఎఫ్, ఎస్టీయూ, యూటీఎఫ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ

విజయవాడకల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం, వాటి అనుబంధ దేవాలయాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు చేరువ చేసే కార్యక్రమంలో భాగంగా పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపంలో భక్తుల సౌకర్యార్థం శనివారం అధికారులు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. దాత సూరెడ్డి వేణు సహకారంతో అన్నప్రసాదాన్ని అందజేశారు. కల్యాణ మండపం ప్రాంగణంలోని టీటీడీ దేవాలయంలో అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు భక్తులకు లడ్డూ ప్రసాదాలను విక్రయించారు. టీటీడీ అనుబంధ దేవాలయాల సూపరింటెండెంట్ రామచంద్రరావు మాట్లాడుతూ.. ఉన్నత అధికారుల సూచన మేరకు ప్రతి శనివారం అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.


అంబేడ్కర్ కాలనీలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, నాయకులు


వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న లిఖిత, నాయకులు


30వ డివిజన్ కార్పొరేటర్ జానారెడ్డి ఆధ్వర్యంలో..


మధురానగర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ లక్ష్మీపతి, నాయకులు


నందమూరినగర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విష్ణు, డిప్యూటీ మేయర్ శ్రీశైలజ

చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్సార్

వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): నిరుపేదలకు సైతం కార్పొరేట్ విద్య, వైద్యం అందించిన మహోన్నత నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని ఏపీ ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక 29వ డివిజన్ మధురానగర్‌లో కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, నాయకులు కంభం కొండలరావు, పోలుకొండ శ్రీనివాసరావు, అక్బర్ పాల్గొన్నారు. 31వ డివిజన్ అంబేడ్కర్ కాలనీలో కార్పొరేటర్ పెనుమత్స శిరీష ఆధ్వర్యాన వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే విష్ణు పాల్గొని భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. డివిజన్ ఇన్‌చార్జి పెనుమత్స సత్యం, పి.పట్టాభిరామరాజు, బెజ్జం రవికుమార్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. 30వ డివిజన్ రామకృష్ణాపురంలో కార్పొరేటర్ బి.జానారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే విష్ణు పాల్గొని పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం బుడమేరు వంతెన సెంటర్‌లో కార్పొరేటర్ జానారెడ్డి ఆధ్వర్యంలో 1,200 మందికి అన్నదానం చేశారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి డాక్టర్ పూనూరు లిఖిత పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, నాయకులు బల్లం కిషోర్, కమ్మిలి రత్నకుమార్, గుడ్డేటి అనిల్‌కుమార్, లఖంరాజు సునీత పాల్గొన్నారు. 27వ డివిజన్ కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి కేక్ కట్ చేసి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు కొండాయగుంట రాము, బి.వసంతకుమార్, పి.వంశీ పాల్గొన్నారు. 32వ డివిజన్‌లో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కో ఆప్షన్ సభ్యురాలు గుండే సుభాషిణి కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు పేరం త్రివేణిరెడ్డి, జి.సుందర్‌పాల్ పాల్గొన్నారు.

బడ్డీ కొట్లు, తోపుడు బండ్లు అందజేత

లబ్బీపేట(విజయవాడతూర్పు): 24వ డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత ఆధ్వర్యంలో ముగ్గురికి బడ్డీ కొట్లు, ఇద్దరికి తోపుడు బండ్లు అందజేశారు. సీతారామపురం కడియాల వారి వీధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. గిరిపురం మూడు విగ్రహాల సెంటర్‌లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే విష్ణు ప్రారంభించారు. దీపక్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మోజెస్, శంకర్, వెంకట్రామిరెడ్డి, చంటి పాల్గొన్నారు.

సింగ్‌నగర్ వ్యాప్తంగా..

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): సింగ్‌నగర్, న్యూరాజరాజేశ్వరీపేట, వాంబేకాలనీ, నందమూరి నగర్, ఆంధ్రప్రభకాలనీ, కృష్ణాహోటల్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే విష్ణు, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, కార్పొరేటర్లు, నాయకులతో కలిసి కేకు కట్‌చేసి, పండ్లు పంపిణీ చేశారు. న్యూరాజరాజేశ్వరీపేటలో కార్పొరేటర్ ఇసరపు దేవి నివాళులర్పించారు. నాయకులు ఇసరపు రాజు, కాళ్ల ఆదినారాయణ, పఠాన్ నజీర్‌ఖాన్, ప్రేమ్, చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నందమూరినగర్, ఆంధ్రప్రభకాలనీ, కృష్ణాహోటల్ సెంటర్ ప్రాంతాల్లో జయంతి వేడుకలు జరిగాయి. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, వరలక్ష్మి, శర్మ పాల్గొన్నారు. నాయకులు కర్రి రాజారత్నం, జొన్నలగడ్డ రామకృష్ణల సంయుక్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వేడుకలు జరిపారు. ముందుగా ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, కార్పొరేటర్లు ఇసరపు దేవి, ఎండీ షాహీనాసుల్తానా, ఉమ్మడి రమాదేవి, అలంపూరు విజయలక్ష్మి, తిరుపతమ్మ, బాలి గోవింద్ తదితరులు కలిసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లో ఎమ్మెల్యే విష్ణు, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానాలు పాల్గొని కేక్ కట్‌చేశారు. పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేశారు. కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీమ్, నాయకులు ఎండీ హఫీజుల్లా, ఆదిరాల విజయ్‌కుమార్, కృష్ణ, కోలా శాంతకుమారి, కొండా జయలక్ష్మి పాల్గొన్నారు. వాంబేకాలనీలో వైఎస్సార్ సీపీ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. నాయకులు పొదిగింటి నాగరాజు, బెవర నారాయణ, బత్తుల దుర్గారావు, ఇస్మాయేల్ పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.

33వ డివిజన్‌లో

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ 33వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను సత్యనారాయణపురం శివాజీకేఫ్ సెంటర్‌లో నిర్వహించారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కార్పొరేటర్ శర్వాణీమూర్తి పాల్గొని కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. డివిజన్ కో ఆర్డినేటర్ దోనేపూడి శ్రీనివాసరావు, నాయకులు చల్లా సుధాకర్, మైలవరపు రామకృష్ణ, కమ్మిలి రత్నకుమార్, కొల్లూరు రామకృష్ణ, ఉప్పు రంగబాబు పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): లెనిన్ సెంటర్‌లో సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్, లెనిన్ సెంటర్ హాకర్స్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విష్ణు పాల్గొని స్కూల్ పిల్లలకు బ్యాగులు అందజేశారు. కృష్ణా అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధాస్వామి, 23వ డివిజన్ ఇన్‌చార్జి ఆత్మకూరి సుబ్బారావు, నాయకులు వెన్నా రత్నారావు, చల్లా సుధాకర్, పాపయ్య, అక్బర్, వై.అంజిబాబు, కె.గోపి, వి.ప్రసాద్, వెంకట రమణ, ఎస్.శ్రీను పాల్గొన్నారు.

పాయకాపురం పరిధిలో..

పాయకాపురం(విజయవాడరూరల్): 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎల్‌బీఎస్ నగర్‌లోని మూడు బొమ్మల సెంటర్‌లో వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. డివిజన్ కో ఆర్డినేటర్ కె.వీరబాబు, నాయకులు అలంపూరు విజయ్, రామిరెడ్డి, బోరాబుజ్జి, వీరంకి నాగేశ్వరావు, ఎస్‌కె.మస్తాన్, హైమావతి, సావిత్రి, ఎస్‌కె సుభాని పాల్గొన్నారు. 61వ డివిజన్ శాంతినగర్ భాస్కరావు కొట్టు సెంటర్ జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి, నాయకులు ఉమ్మడి వెంకట్రావ్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. 64వ డివిజన్ కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం జరిగింది. నాయకులు పందిరి వాసు, కో ఆర్డినేటర్ ఇస్మాయిల్, ఇన్‌చార్జి జె.శివ, మేడా రమేష్, వెంకటేశ్వరమ్మ, విమల, ఉమా పాల్గొన్నారు. పైపులరోడ్డు సెంటర్ రవీంద్ర ఫంక్షన్ హాల్ వద్ద 61వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు బల్లం కిషోర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం జరిగింది. పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్ పాల్గొని 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనపురెడ్డి రామిరెడ్డి, అశోక్, ఫణి, హరి, భరద్వాజ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


దాబాకొట్టు సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ రుహుల్లా తదితరులు


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు


చీరలు పంపిణీ చేస్తున్న తోట శ్రీనివాస్


పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


బడ్డీకొట్టు అందిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ అనిత


న్యూరాజరాజేశ్వరీపేట వేడుకల్లో..


శివాజీకేఫ్ సెంటర్‌లో పండ్లు పంపిణీ

చరిత్రలో నిలిచిపోయిన మహానేత వైఎస్సార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): చరిత్రలో నిలిచిపోయిన మహానేత వైఎస్సార్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయవాడ పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద గల వైఎస్సార్ పార్క్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఆయన 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పాల్గొని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. విప్లవాత్మక పథకాలను అమలు చేసి పరిపాలనలో మనసున్న మారాజుగా గుర్తింపు పొందారన్నారు. వైఎస్సార్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కొలువై ఉంటారని చెప్పారు. హోం మంత్రిగా మహిళకు అవకాశం కల్పించారన్నారు. సీఎం వైఎస్ జగన్ ఏకంగా దళిత మహిళను హోం శాఖ కేటాయించారన్నారు ఎమ్మెల్యే వెలంపల్లి మాట్లాడుతూ.. మహానేత వైఎస్సార్ విద్యా, వైద్యానికి, వ్యవసాయానికి పెద్ద పీట వేశారన్నారు. ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం వైఎస్సార్ అని పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతిని నేడు రైతు దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడారు. పార్టీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు విష్ణు, వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, వాసిరెడ్డి పద్మ, అవినాష్

జాతీయ సాంఘిక నాటికల పోటీలు ప్రారంభం


విజయవాడకల్చరల్: డాక్టర్ వైఎస్సార్ కళా పరిషత్, పొలపర్తి మల్లికార్జునరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రదర్శించే జాతీయ సాంఘిక నాటికల పోటీలు శనివారం మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. దేవుడు కనిపించాడు, గులాబీరేకులు, అమ్మకు ఆఖరిలేఖ నాటికలను ప్రదర్శించారు. నాటికల పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక నాటక పరిషత్ వ్యవస్థాపకుడు బుద్ధాల వెంకటరామారావు ప్రారంభించారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు డోగిపర్తి శంకర్రావు మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు. పొలపల మల్లికార్జునరావు మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి అమృత వర్షిణి సంస్థ లక్ష్యాలను వివరించారు. గుడివాడ లహరి, కొప్పుల అశోక్ ఆనంద్ నిర్వహించారు. నాటక రంగానికి చెందిన పొలుదాసు రంగనాయకులు వాసు, రౌతు తదితరులు పాల్గొన్నారు. యువ కళాకారిణి జాహ్నవిని నిర్వాహకులు సత్కరించారు. గుంటుపల్లి మధురిమ చేసిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.

సామాజిక అంశాల సమాహారం చంద్రశేఖరరావు సాహిత్యం

విజయవాడకల్చరల్: డాక్టర్ వి.చంద్రశేఖరరావు సాహిత్యం సామాజిక అంశాల సమాహారమని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. డాక్టర్ వి.చంద్రశేఖరరావు సాహితీ కుటుంబం ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని శిఖరా స్కూల్‌లో చంద్రశేఖరరావు రచించిన ఆకుపచ్చని దేశం నల్లమిరయం చెట్టు నవల ఆవిష్కణ సభను నిర్వహించారు. భాషా పరిశోధకుడు డాక్టర్ పాపినేని శివశంకర్ గ్రంథాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ చంద్రశేఖర్ సాహిత్య జీవితం అంశంగా ప్రసంగించారు. విద్యావేత్త బండ్ల మాధవరావు సాహితీవేత్తలు వాడ్రేవు వీరలక్ష్మీదేవి, మంజులూరి కృష్ణకుమారి, కాట్రగడ్డ దాయానంద్ ప్రసంగించారు. తొలి ప్రతిని చంద్రశేఖరరావు సహచరి డాక్టర్ ప్రసూనకు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారె సమర్పణ

మధురానగర్(విజయవాడసెంట్రల్): దుర్గాపురం పున్నయ్యకాలనీలో సల్లా శ్రీను ఆధ్వర్యాన ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ వారికి ఆషాఢ మాసం సారెను శనివారం భక్తిశ్రద్ధలతో సమర్పించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని సారె ఊరేగింపును ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో మహిళలు మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి బయలుదేరి వెళ్లారు.



ఉమ్మడి పౌరస్మృతి ప్రయత్నాలు అభ్యంతరకరం

కృష్ణలంక(విజయవాడతూర్పు): స్వేచ్ఛా, సమానత్వం, సోదర భావాలను క్రూరంగా అణచివేస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతిని తేవడానికి చేస్తున్న ప్రయత్నాలు అభ్యంతరకరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయవాడ గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో భారత్ బచావో, ముస్లిం ఆలోచనాపరుల వేదిక, ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ తదితర సంస్థలు ఉమ్మడి పౌరస్మృతి అమలు ప్రయత్నానికి వ్యతిరేకంగా శనివారం సభ నిర్వహించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ జవహర్ అలీ మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు, ఆర్థిక మాంద్యాన్ని అదుపు చేయలేని ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించడానికి మత రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి పౌరస్మృతిని రూపొందించాలన్నారు. సీనియర్ పాత్రికేయుడు డానీ, చిగురుపాటి భాస్కరరావు, డాక్టర్ రెహమాన్, అక్కినేని వనజ, డి.ప్రభాకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

భవానీపురం(విజయవాడపశ్చిమ)/అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ అర్బన్ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్త, సహాయకురాలి పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ విజయవాడ అర్బన్ అధికారిణి డి జ్యోత్స్న ఒక ప్రకటనలో కోరారు. పశ్చిమ నియోజకవర్గంలోని మహంతిపురం అంగన్‌వాడీ సెంటర్‌లో కార్యకర్త(ఓసీ/53వ డివిజన్), సింగ్‌నగర్ - 05 (ఎస్సీ/58వ డివిజన్), సింగ్‌నగర్ - 12(బీసీ/బి/58వ డివిజన్), కొత్తపేట - 6(ఓసీ/48వ డివిజన్), బాప్టిస్ట్‌పాలెం - 1(ఎస్సీ/35వ డివిజన్), పెజ్జోనిపేట - 3(ఎస్సీ/35వ డివిజన్), కొత్త రాజరాజేశ్వరిపేట - 6(ఓసీ/57వ డివిజన్), ప్రకాష్‌నగర్ - 9(ఓసీ/58వ డివిజన్), మారుతీనగర్ (ఓసీ/26వ డివిజన్) అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకురాళ్ల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను కోరుతున్నామన్నారు. ఈ నెల 14వ తేదీ లోగా ఉమాశంకర్ నగర్ 1వ లైన్, ఎస్ఎన్ఆర్ అకాడమీ, కానూరులోని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం కార్యాలయంలో దరఖాస్తులను వ్యక్తిగతంగా అందజేయాలన్నారు. వివరాలకు 94408 14595 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

పాయకాపురం(విజయవాడరూరల్): నున్న పోలీసు స్టేషన్ పరిధి వాంబే కాలనీలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బంది వాంబే కాలనీలో తనిఖీలు చేయగా పొంద్రాజ హరీష్(22), వద్ద కిలో 100 గ్రాములు, మీసాల పవన్‌కుమార్(23)వద్ద కిలో 70 గ్రాములు గంజాయిను స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.